TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 62 సోమవారం, మార్చి 30, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# ఆ ఉద్యోగులకు బిగ్ షాక్..

## జీతంలో ప్రతి నెలా రూ. 10వేలు కట్: సీఎం రేవంత్ సంచలన నిర్ణయం



**హైదరాబాద్, మార్చి 29:**రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ తాజాగా ఆమోదం తెలిపింది. వృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమాన్ని పరిరక్షిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో 'తెలం గాణ ఉద్యోగుల జవాబుదారీతనం, తల్లిదండ్రుల పోషణ పర్యవేక్షణ బిల్లు-2026'ను ప్రవేశె ఎట్టింది. ఈ బిల్లుకు ఆమోదం లభించింది. దీని ప్రకారం పేరెంట్స్ ను పట్టించుకోని ఉద్యోగి వేతనంలో 15 శాతం కోత విధిస్తారు. ఆ నగదును పేరెంట్స్ ఖాతాలో జమ చేస్తారు. రాష్ట్రం లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకూ ఈ చట్టం వర్తిస్తుంది. పేరెంట్స్ ను పట్టించుకోని వారికి ఇది గుణపాఠం అని.. అలాంటి వారిని సామాజిక బహిష్కరణ చేయా లని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తిని ధారపో స్తారని.. కానీ పిల్లలు మాత్రం రెక్కలు వచ్చిన తర్వాత తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదన్నారు. వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవడానికి ఈ చట్టం తెచ్చామని తెలిపారు. ఇక సహాయం కోరుకునే తల్లిదండ్రులు ఒక ప్రత్యేక అధికారికి, సాధారణంగా జిల్లా కలెక్టర్ కు, అధికారిక దరఖాస్తును సమర్పిం చుకో వచ్చు. కేసును సమీక్షించి, తగిన ఆర్థిక భత్యాన్ని నిర్ణయిస్తారు. ఈ కోత ఉద్యోగి జీతంలో 15 శాతం లేదా నెలకు రూ. 10,000.. ఇలా ఈ రెండు ఆప్షన్స్ లో ఏదో ఒకటి ఉంటుంది. దరఖాస్తులను తల్లి, తండ్రి విడివిడిగా లేదా ఉమ్మడిగా సమర్పించుకునే అవకాశం ఉంది. సంబంధిత అధికారి 60 రోజుల్లో ఈ విషయాన్ని పరిష్కరించాల్సి ఉంటుంది. అయితే ప్రత్యేక అధికారి చర్యలు తీసుకోవడంలో విఫలం అయి తే.. ఆ తల్లిదండ్రులు పదవీ విరమణ చేసిన హై కోర్టు న్యాయమూర్తికి అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. జవాబుదారీతనం, నిబంధనల పాటి ంచడాన్ని నిర్ధారించడానికి ఆ న్యాయమూర్తి రాష్ట్ర స్థాయిలో కమిషనర్ గా వ్యవహరిస్తారు. ఈ చటా ట్న్ని ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు సైతం వేశారు.

# 'కష్టకాలంలో అండగా నిలిచారు'..

## గల్ఫ్ దేశాల ప్రజలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ :**పశ్చిమాసియానెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూ ఏఈ సౌదీ అరేబియా ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపో యినప్పుడు వేలాదిమంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల మారాయి.

# తెలంగాణలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది

## : హరీశ్ రావు



**హైదరాబాద్, మార్చి 29:** సీఎం రేవంత్ రెడ్డి.. తన బావమరిది, తమ్ముడిపై ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దీనిపై హౌస్ కమిటీ విచారణకు తాను సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. 'మీ తమ్ముడి అవినీతిపై విచారణకు సిద్ధమైతే.. నేనూ సిద్ధమే. మీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే.. దానికీ సిద్ధమే' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఛాలెంజ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ, సీఐడీ విచారణలు వద్దని.. తామిద్దరమే కలిసి సిట్టింగ్ జడ్జి విచారణకు వెళ్దామంటూ సీఎంకు సవాల్ విసిరారు.

'సవాల్ చేసి అడుగుతున్నా.. విచారణకు సిద్ధమా?' అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. తప్పు చేయకపోతే ఎందుకు తోక ముడుస్తున్నారు? అని నిలదీశారు. 20 కుంభకోణాలపై విచారణకు ప్రభుత్వానికి తాము లేఖ రాశామని హరీశ్ రావు గుర్తు చేశారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణాలపై తమ పోరాటం ఆపేదే లేదని బల్లగుద్ది మరీ చెప్పారు హరీశ్ రావు.సమాధానం చెప్పలేకే.. సీఎం రేవంత్..: హరీశ్ రావుమంత్రి పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. దీనిలో అవినీతి జరిగినట్లు సభలో సీఎం రేవంత్ అంగీకరించారని గుర్తుచేశారు. మైనింగ్‌లో తప్పు జరిగినట్లు నిండు సభలో సీఎం ఒప్పుకున్నారన్నారు. ఆధారాలతో పాటు మంత్రి పొంగులేటి దొరికిపోయారని పేర్కొన్నారు. అయినా ముఖ్యమంత్రి ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి సమాధానం లేకనే.. సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.సీఐడీ.. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని దర్యాప్తు సంస్థ అని.. దీని విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావని హరీశ్ రావు అన్నారు. ఈ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అనేక అక్రమ కేసులు బనాయించారని హరీశ్ రావు విమర్శి ంచారు. కౌశిక్‌రెడ్డిపై పగబట్టినట్లు ఈ ప్రభుత్వం వ్యవప ారిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజా స్వామ్యంపై దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'దళితులకు సీఎం రేవంత్ చేసిందేంటి?' అని ప్రశ్నించిన ఆయన.. దళిత, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.సభలో వేయాలన్నారు.

# వాళ్లు వచ్చారో మీరు మాంసం కూడా తినలేరు

## : మమతా బెనర్జీ



**పురూలియా:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజలు కనీసం మాంసం, గుడ్లు తినే పరిస్థితి కూడా ఉండదని అన్నారు. పురూలియాలో ఆదివారంనాడు జరిగిన బహిరంగ సభలో మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే ప్రజలపై బీజేపీ దాడులు జరుపుతోందని ఆరోపించారు.'బీజేపీ పాలిత రాష్ట్రాల్లో చేపలు తినరు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే మీరు కూడా మాంసం, గుడ్లు తినలేరు. బీజేపీ ఏకపక్షంగా ఉంటుంది. వేరే మతాన్ని వాళ్లు విశ్వసించరు. అల్లర్లను ప్రోత్సహిస్తారు. అల్లర్లను ప్రేరేపించడం ప్రజలను చంపడం ద్వారా అధికారంలోకి వస్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గిరిజనులు, మహిళలపై ఎక్కువ దాడులు జరుగుతున్నాయి. మన బెంగాలీ మాట్లాడే ప్రజలపై కూడా ఇతర రాష్ట్రాల్లో దాడులు జరుగుతున్నాయి.

# డీఎంకే మేనిఫెస్టో విడుదల..

## సీఎం స్టాలిన్ వరాల జల్లు..



**తమిళనాడు:**తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని వేగవంతం చేశాయి. అధికార డీఎంకే పార్టీ మరోసారి గద్దెనెక్కాలని ఉవ్విళ్లూరుతోంది. ఇక ప్రధాన ప్రతిపక్షమైన ఏఐఏడీఎంకే పార్టీ ఈసారి అధికారం తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న విజయ్ దళపతి టీవీకే పార్టీ అధికారమే లక్ష్యంగా దూసుకెళ్తోంది. ఈ పరిణామాల మధ్య తమిళనాట రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అయితే తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార డీఎంకే పార్టీ ఓటర్లపై మరోసారి వరాల జల్లు కురిపించింది.డీఎంకే మేనిఫెస్టోలోని వివరాల ప్రకారం.. తమిళనాడులో మళ్లీ డీఎంకే అధికారంలోకి వస్తే మహిళలకు అందుతున్న నెలవారీ గౌరవ వేతనాన్ని రూ. 1000 రూపాయల నుంచి 2 వేల రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చింది. అలాగే వృద్ధాప్య పింఛను రూ.2వేలకు పెంపుతోపాటు ఇల్లత్తారసి తెలిపారు.

# న్యాయం చేయలేకపోయా కవిత ఆవేదన

**హైదరాబాద్, మార్చి 29:**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 5 లక్షల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పోరాటం మరో 'తెలంగాణ ఉద్యమం'లా కనిపిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జేఏసీ నిర్వహిస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపిన ఆమె, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయినందుకు బహిరంగంగా క్షమాపణలు చెప్పారు."ఆనాటి ప్రభుత్వ నిర్ణయాల్లో నేను కూడా భాగమే.. ఆ పాపంలో నాకు వాటా ఉంది. మీ జీవితాల్లో మార్పు తీసుకు రాలేకపోయినందుకు.. మీ చెల్లిగా నన్ను క్షమించాలని కోరు తున్నాను" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ధర్నా ప్రాంగణంలో చర్చనీయాంశమయ్యాయి.ప్రభుత్వంపై ఒక్క రూపాయి అదనపు భారం పడకుండానే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్దేశపూర్వకంగా ఏజెన్సీలకు కొమ్ముకాస్తోందని కవిత ఆరోపించారు. వెంటనే అవుట్ సోర్సింగ్




ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. "900 ఏజెన్సీలకు లాభం చేకూర్చడం కోసం 5 లక్షల మంది ఉద్యోగుల పొట్ట కొడుతున్నారు. ఏజెన్సీలకు జీఎస్టీ తగ్గించిన ప్రభుత్వం, ఆ ప్రయోజనాన్ని ఉద్యోగులకు ఎందుకు బదిలీ చేయడం లేదు?" అని ఆమె ప్రశ్నించారు. రెండు రోజుల్లోగా ఉద్యోగ భద్రతపై జీవోలు రాకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో చురుగ్గా ఉన్న కోదండరాం, హరగోపాల్ వంటి మేధావుల మౌనాన్ని కవిత తప్పుబట్టారు. గతంలో ధర్నా చౌక్ ఎత్తివేతపై మాట్లాడిన వారు, ఇప్పుడు అదే ధర్నా చౌక్ వద్ద ఉద్యోగులు ఆత్మఘోష వినిపిస్తున్నా ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. "మేధావుల మౌనం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు శాపంగా మారింది. రేవంత్ రెడ్డికి మద్దతు తెలిపిన వారు ఇప్పుడు ఈ 5 లక్షల కుటుంబాల గోడును పట్టిం చుకోవాలి" అని ఆమె సూచించారు.తెలంగాణ జాగృతి త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరించబోతోందని కవిత ఈ వేదికపై కీలక ప్రకటన చేశారు. "మా పార్టీ అధికారంలోకి వస్తే అసలు ప్రభుత్వంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే వ్యవస్థలే ఉండవు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరాలంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఉండాలన్నదే చేశారు.

# ఇరాన్ తో యుద్ధం వేళ ట్రంప్‌కు

## చుక్కలు చూపిస్తున్న అమెరికా ప్రజలు





**అమెరికా:**అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన విధానాలకు వ్యతిరేకంగా అమెరికా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. 'నో కింగ్స్' నిరసనలు చేపట్టారు. ట్రంప్ వెంటనే తన పదవిని వీడా లని డిమాండ్ చేశారు. వేలాది మంది ప్రజలు పాల్గొని, నినాదాలు చేశారు. మొత్తం 50 రాష్ట్రాలలో 3,200కు పైగా నిరసనలు జర ుగుతున్నాయి. ఇరాన్ యుద్ధంపై వ్యతిరేకత కూడా ఈ తాజా ప్రదర్శనలకు పాక్షికంగా కార ణమని నిర్వాహకులు తెలిపారుఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన విధానాలకు వ్యతిరేకంగా అమెరికా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ర్యాలీలలో వేలాది మంది ప్రజలు పాల్గొని, నినాదాలు చేశారు. మొత్తం 50 రాష్ట్రాలలో 3,200కు పైగా నిరసనలు జరుగుతున్నట్లు నిర్వహకులు తెలిపారు. 50 రాష్ట్రాల్లో 3 వేల చోట్ల నో కింగ్స్ నిరసనలు చేపట్టారు. 90 లక్షల మందికి పైగా రోడ్లపైకి వచ్చారు. లాభాల కోసం యుద్ధమా అంటూ నినాదాలు చేశారు. అమె రికా సైనికులు అమ్మకానికి లేరని నినదించారు. గత జూన్‌లో జరిగిన తొలి ఉద్యమంతో పోలిస్తే, ఈ నిరసనలో పాల్గొన్నవారి సంఖ్య దాదాపు 40 శాతం పెరిగినట్లు తెలిపారు. ఈ ఏడాది చివర్లో యూఎస్ మధ్యంతర ఎన్నికలు జరగబోతున్నాయి. ఇడాహో, వ్యోమింగ్, మోం టానా, ఉటా వంటి రిపబ్లికన్ మొగ్గు ఉన్న రాష్ట్రాల వారు కూడా తాజా నిరసనల్లో భారీగా పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# పేదల ఇళ్ల పండగ

## రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల ఇళ్ల పంపిణీ

**అమరావతి, మార్చి 29:**"ప్రతి పేదవాడికీ గౌరవప్రదమైన గూడు ఉండాలి" అనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. రెండో విడత సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 2.5 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనుంది.తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గంలో నిర్వహించే ఈ మెగా ఈవెంట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొని, లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయిం"నున్నారు21 నెలలు... 5.50 లక్షల ఇళ్లు..కూటమి అధికా రంలోకి వచ్చాక ఈ 21 నెలలో రెండోసారి ప్రభుత్వం ఇళ్ల పంపిణీ చేస్తోంది. గతేడాది నవంబర్‌లో రాయచోటి నుంచి 3 లక్షల ఇళ్లను రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు అప్పగించింది. రెండో విడత లో భాగంగా



సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడపేట మండలం, పుదూరు గ్రామం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష టిడ్కో ఇళ్లతో పాటు మరో 1.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం అనంతరం పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం మొదలుపెట్టి ఏడాదవుతున్న సందర్భంగా తిరు పతిలో నిర్వహించే వార్షికోత్సవ కార్యక్రమంలో పాల ్గొంటారు.ముఖ్యమంత్రి పర్యటన వివరాలు.సీఎం చంద్రబాబు పర్యటన ఉదయం నుంచి రాత్రి వరకు నిమిషాల వ్యవధిలో పక్కాగా రూపొంది ంచబడిం ది:ఉదయం 10:00: అమరావతి నుంచి బయలు దేరుతారు.ఉదయం 11:50: సూళ్లూరుపేట నియోజకవర్గం, పుదూరుకు చేరుకుంటారు.ఉదయం 11:55: లబ్ధిదారులతో కలిసి టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం వారితో ముచ్చటిస్తారు.మధ్యాహ్నం 12:40: ప్రజావేదిక బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

# వీరశైవ లింగాయత్ సమాజ సమస్యలు పరిష్కారానికి కృషి.

**- టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**





**సంగారెడ్డి,మార్చ్ 29,మన మహతి న్యూస్**
:సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజ సమావేశం రాజకీయ, సామాజిక ప్రాధాన్యతను సంతరించుకుంది. పీఎస్ఆర్ గార్డెన్ వేదికగా జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు అధ్యక్షతన, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సమాజ సమస్యలపై స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా బసవ భవనం నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.సమాజ ఐక్యతే అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శైవ సంప్రదాయాలకు ప్రతీక అయిన బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో మహిళల భాగస్వామ్యం విశేషంగా కనిపించింది. మహిళల పాత్రను గుర్తించడంతో పాటు వారి సమస్యలపై కూడా చర్చించారు. సమాజ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మరెల్లి అడవప్ప, వెన్న చక్రేశ్వర్, అశోక్, మహిళా విభాగానికి చెందిన అరుణ, శారద, కోశాధికారి సంతోష్ పాటిల్, అణిశెట్టి జయప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి శరత్ బాబు, మీడియా ఇన్‌చార్జ్ మల్లేశం, మండల తాలూకా అధ్యక్షులు శివకుమార్, నాగేశ్వర్, సతీష్ పాటిల్, మాటూరి సంతోష్, ప్రసాది రవిశంకర్, నవీన్, మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు వీరశైవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కేసులో 7 మంది నిందితులు రిమాండ్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐ పి ఎస్



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా**
మద్దూరు మండలం మోమినపూర్ గ్రామంలోని జడ్‌పి హెచ్‌ఎస్ జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో చోటుచేసుకున్న మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో మొత్తం 7 మంది నిందితులను పోలీసులు రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐ పి ఎస్ తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు ఏ 1 చండేపల్లి స్వామి (ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పెదిరపాడు గ్రామం) తన అధికారాన్ని దుర్వినియోగం చేసి బాలికతో అనుచితంగా ప్రవర్తించిన ఘటన సీసీ కెమెరాల్లో నమోదైనట్లు వెల్లడించారు. ఆ సీసీ కెమెరాలను ఏ 2 గుర్నాథ్ రెడ్డి (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) ఏర్పాటు చేయగా, ఆ వీడియోను ఏ 3 కర్ణి చెన్నకేశవులు దాచిపెట్టినట్లు తెలిపారు.ఇతర నిందితులు ఏ 4 గుల్ల రవికుమార్, ఏ 5 బి. ఆనంద్, ఏ 6 విజయ్ కుమార్, ఏ 7 మేకల రవి సాక్ష్యాలను దాచిపెట్టడం, వీడియోను అనధికారికంగా పంచుకోవడం, అలాగే డబ్బుల కోసం రాజీ ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసు విచారణను డీఎస్పీ నల్లపు లింగయ్య చేపట్టగా, ప్రధాన నిందితుడు మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు విచారణలో బయటపడింది. దీంతో అతనితో పాటు సహకరించిన ఇతరులపై పోక్సో, ఐటీ చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేశారు. సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని మొత్తం 7 మందిని రిమాండ్‌కు పంపినట్లు ఎస్పీ తెలిపారు.జిల్లాలో విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112 లేదా 1098 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.చట్టపరమైన పరిష్కారాల బదులుగా స్వయంగా రాజీ ప్రయత్నాలు చేయడం, నేరాలను దాచిపెట్టడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ

**సంగారెడ్డి, మార్చ్ 29,మన మహతి న్యూస్**
:సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో వీరేశైవ సమాజం జిల్లా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో భాగంగా స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం విశేషం.ఈ హెల్త్ క్యాంప్‌ను స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ పాటిల్, డాక్టర్ బిందు మేడం ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్య బృందం సుమారు 100 మంది రోగులను పరిశీలించి, అవసరమైన చికిత్స అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసింది.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఒక మంచి ప్రయత్నంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.





# ఘనంగా తెలుగుదేశం పార్టీ.44.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**మన మహతి న్యూస్. ప్రతినిధి.నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మక్తల్ మున్సిపాలిటీ నందు ఈ రోజు అనగా 29 3 2026 రోజు తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన పేదల దిశను మార్చిన పటేల్ పట్వారి వ్యవస్థలు మార్చి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిన రెండు రూపాయల కిలో బియ్యం ప్రారంభించి పింఛన్లు ఇచ్చిన అరుదైన పాలకుడు నటసార్వభౌముడు పేదల పెన్నిధి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఇట్టి కార్యక్రమంలో పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి ఆంజనేయులు కృష్ణమూర్తి రంగప్ప వెంకటేశు తమ్మిరెడ్డి ఆంజనేయులు వాకిడి తిప్పన శేఖర్ గోపి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు మధుసూదన్ రెడ్డి పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ అటాక్ కమిటీ సభ్యులు

# వీర శైవ లింగాయత్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా బసవ భవనం నిర్మాణానికి నా వంతు కృషి.

**ఎంపీ రఘునందన్ రావు**







**సంగారెడ్డి,మార్చ్ 29,మన మహతి న్యూస్ :**
పోతిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజం సమావేశం రాజకీయ, సామాజిక ప్రాధాన్యతను సంతరించుకుంది. పీఎస్ఆర్ గార్డెన్ వేదికగా జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు అధ్యక్షతన, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరై సమాజ సమస్యలపై స్పందించారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా బసవ భవనం నిర్మాణానికి సంబంధించి మరో ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి సహకారం అందిస్తానని తెలిపారు.సమాజ ఐక్యతే అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శైవ సంప్రదాయాలకు ప్రతీక అయిన బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు.కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో భవన నిర్మాణానికి కేటాయించిన భూమిపై కూడా ఎంపీ స్పష్టత ఇచ్చారు. భూమికి సంబంధించిన లీగల్ అంశాలు సక్రమంగా ఉంటే, అన్ని విషయాలను తానే చూసుకుంటానని, ఎట్టి పరిస్థితుల్లోనూ భవన నిర్మాణం పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో మహిళల భాగస్వామ్యం విశేషంగా కనిపించింది. మహిళల పాత్రను గుర్తించడంతో పాటు వారి సమస్యలపై కూడా చర్చించారు. సమాజ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొత్తంగా, ఈ సమావేశం వీరశైవ లింగాయత్ సమాజ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే దిశగా కీలకంగా నిలిచింది. ఎంపీ ఇచ్చిన హామీలు సమాజంలో కొత్త ఆశలను రేకెత్తించాయి.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మరెల్లి అడవప్ప, వెన్న చక్రేశ్వర్, అశోక్, మహిళా విభాగానికి చెందిన అరుణ, శారద, కోశాధికారి సంతోష్ పాటిల్, అణిశెట్టి జయప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి శరత్ బాబు, మీడియా ఇన్‌చార్జ్ మల్లేశం, మండల తాలూకా అధ్యక్షులు శివకుమార్, నాగేశ్వర్, సతీష్ పాటిల్, మాటూరి సంతోష్, ప్రసాది రవిశంకర్, నవీన్, మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు మరియు వీరశైవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# వర్కూరు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ.

**- మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్.**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్.నియోజకవర్గశీ మాగనూరు మండలం వర్కూర్ గ్రామం. మంత్రి వాకిటి. శ్రీహరి అన్న ఆదేశానుసారం తో మాగనూరు మండలం వర్క్ రు నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి భూమి పూజ చేసిన సర్పంచ్ లక్ష్మయ్య , ఆనంద్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుమరియు వర్కూర్ ఉపసర్పంచు శ్రీమతి ఉప్పరి బన్నమ్మ రవీంద్ర.మరియు వార్డు సభ్యులు మాజీ ఈ అక్స్ .ఎంపీపీ . తిప్పయ , పంచాయత్ రాజ్ ఏ ఈ మారుతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగలప్ప, కృష్ణ,బి రాము, నరసింహ, మహదేవ్,బీజేపీ నాయకులు. హుసేలోల. వెంకటేష్.అశోక్ ,తిప్పరెడ్డి,వివిధ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# అలీన విధానం అమలులో మోడీ విఫలం: బాల నరసింహ




**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా.**అమెరికా ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధ విరమణకు చొరవ చూపటల్లో దేశ ప్రధాని మోదీ విఫలమయ్యారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నరసింహ విమర్శించారు. ఆదివారం రాబర్ట్ అధ్యక్షతన జరిగిన వనపర్తి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాలు దేశాల మధ్య యుద్ధాలు వచ్చినప్పుడు భారతదేశ అలీన విధానం పాటించి యుద్ధ నివారణకు చొరవ చూపారని మోదీ విషయంలో అది లోపించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తనకు అప్పుడు అని మోడీ గొప్పలు చెప్పడం తప్ప యుద్ధంతో ఇండియాకు జరిగే నష్టాన్ని వివరించి రాజీతో యుద్ధ విరమణ చేయించలేకపోయారన్నారు. ఇరాన్, క్యూబా, వెనుజుల దేశాలను ఆక్రమించాలనే ట్రంప్ సామ్రాజ్యవాద రాజ్య విస్తరణ కాంక్ష ప్రజా వినాశనం కలిగించే యుద్ధాలకు కారణమన్నారు. ఇరాన్ దేశంలో 30% చమురు నిల్వలు ఉన్నాయని వాటిని కొండగొట్టేందుకు ఇరాన్ వద్ద యురేనియం అనుబాంబులు ఉన్నాయని వాటితో తమకు ప్రమాదమని ప్రపంచాన్ని తప్పుదారి పట్టించి యుద్ధానికి దిగారు అన్నారు. ఫలితంగా భారతదేశంలో డీజిల్ పెట్రోల్ గ్యాస్ కొరత కు దారి తీసింది అన్నారు. మోడీ మౌనం దేశానికి తీరని నష్టమన్నారు. ఇరాన్ , ఇరాన్ మద్దతు దేశాల వద్ద ఆయుధ సంపత్తి ఉందని ఎంతకాలం యుద్ధం జరుగుతుందో చెప్పలేమని దేశంలో ఎన్ని సమస్యలు వస్తాయో అంతు పట్టడం లేదన్నారు. యుద్ధం తక్షణ ఆపేందుకు భారతదేశం తన వంతు పాత్రను పోషించాలన్నారు. దేశంలో పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ కొరత ఫలితంగా ఇతర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు జీవించలేని పరిస్థితి ఏర్పడబోతోందని సమస్యల పరిష్కారానికి తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అరకొరగా అమలు చేస్తుందన్నారు. చాలామంది అర్హులకు రెండు లక్షల రుణమాఫీ కాలేదని, రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో రైతు ఖాతాల్లో జమ కాలేదని, రైతు బీమా పథకానికి నిధులు కేటాయించలేదని మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వలేదన్నారు. ఆసరా పింఛన్లు రూ. 2000 నుంచి 4 వేలకు పెంచలేదని, ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయలేదన్నారు. హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల్లోను కాంగ్రెస్ మిత్ర ధర్మం పాటించలేదని విమర్శించారు. రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో సొంతంగా పోటీకి సిద్ధం కావాలని కోరారు. ఏప్రిల్ ఒకటి నుంచి పది వరకు ఇంటింటికి సిపిఐ ప్రోగ్రాం ఉందని ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం నేతలు కార్యకర్తలు పని చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చంద్రయ్య, రాబర్ట్, రమేష్, మోష,భాస్కర్,రవీందర్, కురుమయ్య,అబ్రహం, కుతుబ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాగనూరులో మత్తు పదార్థాలు మరియు మారకద్ర వ్వాల నిర్మాలన అవగాహన కార్యక్రమం.

**మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం.30.03.2026.నేడు ఉదయం 10:00 గంటలకు మీఘ్స్రుఅశీశీతీ గ్రామం లోని గ్రామ జడ్.పి.హెచ్.ఎస్. స్కూల్ మాగనూర్ దగ్గర మన తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పిల్లల భద్రత..డ్రగ్స్ కు అడ్డుకట్ట చైల్డ్ సేఫ్టీ... యాంటీ డ్రగ్ డ్రైవ్ అనే కార్యక్రమం లో భాగంగా తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మలచడానికి తెలంగాణలోని అన్ని వర్గాల మరియు ప్రభుత్వ సంస్థల సహకారం మరియు భాగస్వామ్యంతో మత్తు పదార్థాలు మరియు మారకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమం చేపట్టడానికి మాగనూరు పోలీసులు మరియు హైదరాబాదు కి చెందిన స్పెషల్ ఈగల్ టీం కి సంబంధించిన ఉన్నత పోలీసు అధికారులు మరియు నారాయణపేట ఉన్నత అధికారుల చేత అవగాహన కార్యక్రమం ఉంటుంది. కావున గ్రామ ప్రజలు, యువకులు , పిల్లలు పెద్ద ఎత్తున ఇట్టి అవగాహన కార్యక్రమం లో హాజరు కావాలని కోరుకుంటున్నాము.
ఇట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు మాగనూరు

మన మహతి న్యూస్
సోమవారం, మార్చి 30, 2026
manamahatinews.com

# ఇదిగో మీ సమాచారంతో ఒక క్లియర్‌గా రాసిన న్యూస్ ఆర్టికల్:






**సంగారెడ్డి, మార్చ్ 29, మన మహతి న్యూస్ :** హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా యోగా నిర్వహణ సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ వెనుక ఉన్న పార్కులో ఆదివారం ఉదయం “99 రోజుల ప్రగతి ప్రణాళిక”లో భాగంగా “హ్యాపీ సండే” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ప్రజలతో కలిసి యోగా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె తెలిపారు. పిలుపునిచ్చిన వెంటనే పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యోగా గురువులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు సతీష్ రెడ్డి, రవీందర్ నాయక్, ప్రీతి అశ్విన్, ఝాన్సీ రమేష్, వీణా కిరణ్, నర్సమ్మ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌డీఓగా పదోన్నతి పొందిన గుగులోత్ ద్వాలియా కు క్లాస్మేట్స్ ఘన సత్కారం



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రామచంద్ర డిగ్రీ కాలేజీలో కలిసి చదువుకున్న మిత్రుడు గుగులోత్ ద్వాలియాకు ఫారెస్ట్ డిప్యూటీ ఆఫీసర్ (ఎఫ్‌డీఓ)గా పదోన్నతి లభించిన సందర్భంగా ఆయన డిగ్రీ క్లాస్మేట్స్ ఆనందం వ్యక్తం చేస్తూ కలిసి ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, పూలదండలు వేసి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా క్లాస్మేట్స్ మాట్లాడుతూ, గుగులోత్ ద్వాలియా సాధించిన ఈ విజయంపై గర్వంగా ఉందని, ఆయన మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకోవడం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా కృష్ణ, గుగులోత్ హరి, బానోత్ లింబ్య, ఆంగోత్ నాగు, భూక్యా దేవా తదితరులు పాల్గొన్నారు

## కార్మికులపై నిర్బంధాలు ఆపాలి..లేదంటే తీవ్ర పోరాటం: బి మధు

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
రాష్ట్రంలో కార్మికులపై జరుగుతున్న అరెస్టులు, నిర్బంధాలు అప్రజాస్వామికమని, ఇవి వెంటనే ఆపకపోతే తీవ్ర ప్రతిఘటన తప్పదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు హెచ్చరించారు. ఎన్నికల ముందు స్కీమ్ వర్కర్లు, గ్రామపంచాయితీ, బిల్డింగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే ప్రభుత్వం అరెస్టులకు దిగడం సిగ్గుచేటని విమర్శించారు.
స్థానిక మంచికంటి భవన్‌లో బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న కార్మికులను




అడ్డుకోవడం, అరెస్టులు చేయడం, లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన మండిపడ్డారు. ఛలో హైదరాబాద్ పిలుపుతో అసెంబ్లీకి వస్తున్న కార్మికులను అడ్డుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అన్ని అడ్డంకులను అధిగమించి ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించిన కార్మికులను అభినందించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలోనే కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం స్పందించకపోతే వర్షాకాలంలో నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఆశా, అంగన్వాడీ, మున్సిపల్, కాంట్రాక్ట్, బిల్డింగ్ వర్కర్లు సహా అన్ని రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్, కోశాధికారి జిలకర పద్మ, నాయకులు ఈశం వెంకటమ్మ, అబ్దుల్ నభి, పిట్టల అర్జున్, కె సత్య, భూక్యా రమేష్, ధనలక్ష్మి, గద్దల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిదర్శనం గోపిరెడ్డి ప్రమీల -- దొరికిన పార్సిల్ యజమానికి అప్పగింత



**మన మహతి న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం**
లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీ పల్లి గ్రామ పంచాయతీ 9వ వార్డు మాజీ వార్డ్ మెంబర్ గోపిరెడ్డి ప్రమీలకు ప్యాకింగ్‌తో ఉన్న రైస్ కుక్కర్ పార్సిల్ దొరికింది. మానవత్వంతో ఆమె కొరియర్ బాయ్స్‌కు కాల్ చేసి దొరికిన విషయాన్ని తెలియజేశారు. ఫ్లిప్‌కార్ట్ ద్వారా వచ్చిన ఆ వస్తువును యజమానికి తిరిగి అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి ప్రమీలను పలువురు అభినందిస్తూ, ఆమె నిజాయితీ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి ప్రసాద్ (బెంజి) పాల్గొన్నారు.

# కనుమూరు దళిత పేద సన్న కారురైతు కుటుంబాలను సందర్శించిన - దళిత సామాజికవేత - మెహర్ బాబా వాసం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,మార్చి. 30**
ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం కనుమూరు గ్రామంలో కొన్ని పేద సన్నకారు దళిత కుటుంబాలను సందర్శించిన దళిత సామాజికవేత మెహర్ బాబా గత కొన్ని రోజుల నుండి ఆ దళిత వాడలో కొంతమంది దళితుల భూములను గ్రామ మండల స్థాయిలో ఉన్న అధికారులు వీరు పేరు పట్టాదారు పాస్ పుస్తకం ఇవుటకు కొంతకాలం తిప్పించుకొని 2016,వ సంవత్సరంలో ఆన్లైన్ చలానాలు కట్టించుకొని ఈ దళితులను దర్జాగా మోసం చేశారని దళిత పేద సన్నకారు రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఈ మండల గ్రామాల్లో ఉన్న రెవెన్యూ అధికారులు మా దళితుల భూములను అగ్రవర్ణ కబ్జాదారులకు దోచి పెట్టాలని 10,సంవత్సరాల నుంచి తిప్పుతూ మా దళితులకు చెందవలసిన భూమిని ఆన్లైన్ చేయకుండా మోసం



చేశారని 10,సంవత్సరాల నుంచి మండల కార్యాలయం చుట్టూ తిరిగి కొంతమంది చనిపోయారని ఆ చనిపోయిన వారి కుటుంబాలకైనా ఆ భూములను ఆన్లైన్ చేయాలని ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని ఆ దళిత పేద సన్న కారు వృద్ధాప్య లో ఉన్న దళితులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు
త్వరలోనే ఈ విషయాలను తిరువూరు రెవెన్యూ డివిజనల్ మెజిస్ట్రేట్ వారి దృష్టికి తీసుకు వెళతానని దళిత సామాజిక వేత మెహర్ బాబా వారికి తెలిపి ఊరటను ఇచ్చారు.

## విస్సన్నపేట మండల పార్టీ కార్యాలయంలో ఘనుముగా తెలుగుదేశం పార్టీ 44.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,మార్చి.30**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు ఘనంగా తెలుగుదేశం పార్టీ 44.వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు
రాయల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కొత్తపల్లి ఆశిస్ లాల్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి ఆశిష్ లాల్ మాట్లాడుతూ తన సొంత నియోజకవర్గం తిరువూరు నియోజకవర్గమే అయినా తాను పుట్టింది పెరిగింది కొవ్వూరులోనేతిరువూరు నియోజకవర్గంలో తన తండ్రి జవహర్ ని ఎంతగా గౌరవంగా చూస్తారో నన్ను కూడా అంతే ప్రేమతో అభిమానిస్తారు అనిఎంతో కష్టపడి పార్టీని గెలిపించుకున్నాం ఎటువంటి సమస్యలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండి 2029 ఎన్నికల్లో కూడా అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# తిరువూరు పట్టణ పరిసర ప్రాంతాలలో జోరుగా ఐపీఎల్ ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ లు

- చేతులు మారుతున్న లక్షల రూపాయలు!
- అత్యధికంగా బెట్టింగ్ కు ఆకర్షితులు అవుతున్న యువత!
- చూసి న చూడనట్టు వదిలేస్తున్న అధికార యంత్రాంగం!
- నెలమంతులిలే కారణం అంటున్న ప్రజానీకం!

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 30**
తిరువూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో జోరుగా ఐపిఎల్ ఆన్లైన్ క్రికెట్ బెట్టింగులు చేతులు మారుతున్న లక్షల రూపాయలు పట్టించుకోని అధికార యంత్రాంగం అందుకు కారణం నెల మంత్లీల మహత్యమే అంటున్న ప్రజలుజల్సాలకు అలవాటు పడి,కష్ట పడకుండా డబ్బులు సంపాదన ధ్యేయంగా బెట్టింగ్ కు పాల్పడుతున్న యువత. ట్వంటీ- ట్వంటీ క్రికెట్ తో బెట్టింగ్ మాయలో పడి అప్పులు పాలవుతున్న యువత. దినసరి కార్మికులు సైతం క్రికెట్ బెట్టింగ్ కు బానిసలుగా మారి జీవితాలను ఛిద్రం చేసుకుంటున్న దుస్థితి. బెట్టింగ్ ల్లో సొమ్ములు పోగొట్టుకుని పోయిన సొమ్ము రాబట్టు కావాలని అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ నిండా మునుగుతున్న బెట్టింగ్ బ్యాచ్. ఒకప్పుడు క్రికెట్




సరదా అయితే నేడు 20 - 20 రాకతో క్రికెట్ బెట్టింగ్ గా మారటం సర్వత్రా ఆందోళన కరంగా మారింది. భవిష్యత్ ను తీర్చి దిద్దు కోవాల్సిన భావి భారత యువత బెట్టింగ్ వ్యసనం మాయలో పడి చిల్లర దొంగతనాలకు సైతం పాల్పడుతున్నాడని ఆరోపణలు. బెట్టింగ్ భూతానికి బానిసలుగా మారి ఆర్థికంగా అప్పులు పాలైదిక్కుతోచని పరిస్థితుల్లో పట్టణ,మండలంలో పలువురు యువకులు ఆత్మహత్యకు పాల్పడిన సందర్భాలు లేకపోలేదుదీంతో వారిపై ఆధార పడ్డ కుటుంబాలు ఛిద్రమైన దుస్థితిక్రికెట్ బెట్టింగ్ కారణంగా సమాజంలో గౌరవంగా జీవించే ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా కుదేలై ఆస్తులు తెగనమ్మి రోడ్డు పాలైన దౌర్భాగ్యంప్రస్తుత ఐపీఎల్ బెట్టింగ్ భూతానికి మరెన్ని దిగువ,మధ్య తరగతి కుటుంబాలు బలైవుతాయో అనే ఆందోళన సర్వత్రా వ్యక్తం అవుతుంది. బెట్టింగ్ మాఫియా గురించి తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అందుకు కారణం నెల మంత్లీల మామూలు మహామారి అని పోలీసులపై విమర్శలు మరి పోలీస్ అధికారుల సూచనలతో బెట్టింగ్ కట్టడి అవుతుందా లేదా వేచి చూడాల్సిందే. మరికొన్ని నిజాలు మరోచంచికలో

# అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు తీవ్ర దుమారం - శాసనసభలో నాటకీయ పరిణామాలు



హైదరాబాద్ : : తెలంగాణ శాసనసభలో ఈరోజు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన, నినాదాలతో సభ మారుమోగింది. సీనియర్ నాయకుడు కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ప్రవర్తన, అక్రమ మైనింగ్ దర్యాప్తు డిమాండ్లు, బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్ ఇవన్నీ శాసనసభను కుదిపేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, మంత్రి శ్రీధర్ బాబు తీసుకున్న నిర్ణయాలు కేంద్ర బిందువులుగా నిలిచాయి. ఏవైనా ఆధారాలు ఇస్తే ఎవరిపైనైనా చర్యలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందులో రాజీ ధోరణి ఉండదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా పద్దులపై చర్చ కొనసాగింది. ఇవాళ శాసనసభ ప్రారంభం నుంచే బీఆర్ఎస్ సభ్యులు అక్రమ మైనింగ్‌పై సభా సంఘం వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. స్పీకర్ ఎంత చెప్పినా బీఆర్ఎస్ సభ్యులు వినిపించుకోకుండా నిరసనలు, నినాదాలు చేశారు. విపక్ష బీఆర్ఎస్ సభ్యులు పోడియం వైపు వెళ్లే ప్రయత్నం చేయగా మార్షల్స్ అడ్డుకున్నారు. ఇదే సమయంలో కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి అక్రమ మైనింగ్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని ప్రభుత్వానికి సూచించే ప్రయత్నం చేయగా అధికార పక్షం అడ్డుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సీబీఐకి ఇస్తే 48 గంటల్లో తేల్చేస్తామని కిషన్ రెడ్డి పదే పదే అన్నారని తాము అసెంబ్లీ వేదికగా తీర్మానం చేసి సీబీఐకి కేసు ఇచ్చామని ఇప్పటివరకు అతీగతీ లేదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు.

యజమానులను బెదిరించి : కాళేశ్వరం ప్రాజెక్టునే కాదు, ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని జరిగిన భూ బదలాయింపు అక్రమాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రస్తావించారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో ప్రైవేటు పరిశ్రమ యజమానులను బెదిరించి హరీశ్? రావు సోదరుడు మహేశ్ రావు వందల ఎకరాల భూములు తన పేర బదలాయించుకున్నారని సీఎం నిర్దిష్ట ఆరోపణలు చేశారు. హరీశ్ రావు నిజాయితీపరుడని కేటీఆర్, వెంకటరమణా రెడ్డి నమ్మితే హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అక్రమ మైనింగ్ మొత్తం వ్యవహారంపై సీబీసీఐడీ విచారణకు ఆదేశించామని హౌస్ కమిటీలు నివేదికలు ఇచ్చినా మళ్లీ ప్రభుత్వ విచారణ సంస్థకే వెళ్లాల్సి ఉంటుందన్న సీఎం అందుకే నేరుగా సీబీసీఐడీకి అప్పగించామని వివరించారు. అక్రమ మైనింగ్ విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అయినా, రేవంత్ రెడ్డి కుటుంబమైనా ఇందులో ఉంటే ఆధారాలు బయటపెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభావేదికగా ప్రకటించారు.

పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై దుమారం : ఇదే సమయంలో సీనియర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి బీఆర్ఎస్ నాయకుల వైఖరిని తప్పుబడుతూ మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు తీవ్ర దుమారం రేపింది. కడియం శ్రీహరిని అవమానించేట్లు బాడీ లాంగ్వేజ్‌ను ప్రదర్శించడం, చేతి వేళ్లతో కాల్చేస్తామన్న భావన వచ్చేట్లు వ్యవహరించడంపై అధికార పక్షం నాయకులు తీవ్రంగా స్పందించారు.

దళిత, ఆదివాసీ ప్రజాప్రతినిధులతోపాటు 20మందికిపైగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ విప్‌లు కౌశిక్ రెడ్డి వైఖరిని తప్పుబట్టారు. సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కేట్లు వ్యవహరించిన కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారీ సంఖ్యలో సభ్యులంతా స్పందించడంతో పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారంపై అటు ముఖ్యమంత్రి ఇటు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన సభలోని అధికార పక్షం అంతా ఏకతాటిపైకి వచ్చి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు.

రూల్ పొజిషన్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని దళిత సభ్యుల పట్ల బీఆర్ఎస్ వైఖరిని సభలో ఎండగట్టారు. తెలంగాణ ఏర్పడినప్పుడు తొలి ముఖ్యమంత్రి దళితుడే అవుతారని కేసీఆర్ ఇచ్చిన హామీ తుంగలో తొక్కారని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా భట్టి విక్రమార్కను నియమించి తర్వాత తొలగించారని ఆరోపించారు. స్పీకర్‌గా దళితుడు ఉండవద్దనే వాళ్లు పోడియం ముందుకు వచ్చి నిరసన చేస్తున్నారని దళితులు మంత్రులుగా ఉండకూడదని కుట్రలు చేసి కుల వివక్ష ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. శాసనసభ నియమావళి ఏమి చెబుతోందో సభలో వివరించారు. సభలో అనుచితంగా ప్రవర్తిస్తే ఏలాంటి చర్యలు తీసుకోవాలి, సభ జరగకుండా అడ్డుకుంటే ఏలాంటి చర్యలు ఉంటాయో సభా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి రూల్ పొజిషన్ వివరించారు.

పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని నైతిక హక్కుల కమిటీకి సిఫార్సు చేయాలని మంత్రి శ్రీధర్? బాబు తీర్మానం ప్రతిపాదించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సభలో ఆందోళన చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని కూడా తీర్మానం పెట్టారు. శాసనసభ ఆ తీర్మానాలు రెండింటికీ ఆమోదముద్ర వేసింది. అంతకు ముందు బీఆర్ఎస్ నాయకుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని మంత్రి శ్రీధర్ బాబు సీఎం రేవంత్ రెడ్డి అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణకు ఆదేశించారని రాష్ట్ర స్థాయిలో దాని కంటే పెద్దది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సంబంధించిన బడ్జెట్ పద్దులపై చర్చ జరగాల్సి ఉందని ఏ అంశాలు లేవనెత్తినా సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.హౌస్ కమిటీలను బ్లాక్‌మెయిల్‌కు : సభలో బీఆర్ఎస్ నాయకుల తీరుపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సైతం తీవ్రంగా స్పందించారు. అనుభవం ఉన్న నాయకులు కేటీఆర్, హరీశ్? రావు సభా సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని, గతంలో తాము వేసిన హౌస్ కమిటీలను బ్లాక్‌మెయిల్‌కు వాడుకున్నారని ఆరోపించారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీకి ప్రతిపాదించడం, స్పీకర్ పోడియం వద్ద ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రెండు రోజులపాటు సస్పెండ్ చేశారు.

# శాసన సభ్యుల కార్యాలయము నందు ఘనముగా తెలుగుదేశం పార్టీ 44.వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,మార్చి. 30**

శాసనసభ్యులు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ 44,వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మధిర రోడ్డు సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి మరియు బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళు లర్పించిన శాసనసభ్యులు.అనంతరశీ శాసనసభ్యులు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసిన శాసనసభ్యులు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ ప్రస్తావన గురించి ఏవిని తిలకాంచారు,నాయకుల మరియు కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసారు.



అనంతరం లోకేష్ వీడియో మరియు శాసనసభ్యులు తిరువూరు వచ్చిన దగ్గర నుంచి ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులు గురించి ఏవి వీడియోలు ప్రదర్శించడం జరిగింది.పార్టీ దినోత్సవ సందర్భంగా నాలుగు మండలాల నాయకులు మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మగౌరవంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలో సీఎం స్థానాన్ని సొంతం చేసుకొని తెలుగు రాష్ట్ర ప్రజలు సత్తా ఏంటో ఢిల్లీ వరకు వినిపించరాని,ఎన్టీఆర్ జీవిత చరిత్ర గురించి తెలియజేయడం జరిగింది.అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ నేను ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చదువుతున్న రోజుల్లో ఒక విషయం గురించి అప్పటి సీఎం ఎన్టీఆర్ తో 1994, సంవత్సరంలో మొదటగా హైదరాబాద్ లో నేను కలవడం జరిగిందని,ఆ తరువాత చంద్రబాబు హైదరాబాద్ లో చేసినవటువంటి అభివృద్ధి గురించి చంద్రబాబు తో కలిసి ఒక వేదిక మీద నేను మాట్లాడటం జరిగింది అని తెలియజేసారు.అలానే గత వైసీపీ ప్రభుత్వం రాజధాని లేకుండా చేయాలనీ చూస్తుంటే నేను ఒక వేదిక ద్వారా రాష్ట్రానికి రాజధాని ఎందుకు అవసరమో,రాజధాని ఉండటం వలన కలిగే ప్రయోజనాలు గురించి 17,నిముషాలు అనర్గళంగా మాట్లాడిన మాటలు నచ్చి చంద్రబాబు నన్ను పిలిపించి నాతో చెప్పిన మొదటి మాట ఎక్సలెంట్ స్పీచ్ అని, అలానే నాతో 2,నెలలు ప్రయాణం చేయాలనీ బాబు ఆదేశించారని,ఒక రోజు 24,గంటల్లో 22,గంటలు చంద్రబాబు తో ఉన్నానని,రైతులు కోసం అమరావతి ఉద్యమం చేసానని,కొన్ని నెలలు తరువాత నన్ను మరల చంద్రబాబు ఉండవల్లి పిలిపించి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి తిరువూరు పంపించడం జరిగిందని తెలియజేసిన శాసనసభ్యులు.ఒక రోజు ఏబీఎన్ న్యూస్ డిబేట్లో నారా లోకేష్ పాదయాత్ర చేయాలనీ చెప్పిన మొట్టమొదటి వ్యక్తిని నేనే అని గుర్తు చేసిన శాసనసభ్యులు.ఇలా మొదటి తరం ఎన్టీఆర్ తో, రెండో తరం చంద్రబాబు తో,మూడోవ తరం నారా లోకేష్ తో అనుకోకుండా ఆ భగవంతుడు రాసిన స్క్రిప్ట్ ప్రకారం నా ప్రయాణం సాగిందని, తెలుగుదేశం పార్టీతో నా బంధం ఇప్పటిది కాదని తెలియజేసిన శాసనసభ్యులు.తెలుగుదేశం పార్టీ పాటకి మహిళలతో కలిసి చిందులు వేసిన శాసనసభ్యులు.

అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను సన్మానించిన అనంతరం నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన శాసనసభ్యులు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును చిదిమేస్తున్న ఐపీఎల్ ఆన్లైన్ బెట్టింగ్ - ఆన్లైన్ బెట్టింగ్ మహా మారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,మార్చ్.30**

తిరువూరు నియోజకవర్గంలో ఏ.కొండూరు మండలం గొల్లమందల మరియు కంభంపాడు గ్రామాలు కేంద్రంగా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు రోజురోజుకు విస్తరిస్తూ,ఒక విధంగా అడ్డుకోలేని స్థాయికి చేరుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు ముఖ్యంగా యువత, నిరుద్యోగులు మరియు విద్యార్థులు సులభంగా డబ్బు సంపాదించాలనే మాయలో పడుతూ ఈ బెట్టింగ్ బారిన పడుతున్నారు.

ప్రారంభంలోచిన్న మొత్తాలతో మొదలైన ఈ అలవాటు,క్రమంగా పెద్ద మొత్తాలకు దారితీస్తూ వారిని అప్పుల బారిన పడేలా చేస్తోంది.దీనివల్ల యువత ఆర్థికంగా దివాళా తీస్తుండగా,వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంతో పాటు మానసిక వేదనను అనుభవిస్తున్నాయి. ఇళ్లలో ఉన్న నగదు,బంగారం, వాహనాలు వంటి ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తీసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ఈ పరిస్థితి కొనసాగితే యువత పూర్తిగా జూదానికి బానిసలై,వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఇదే సమయంలో,విజయవాడ పోలీస్ కమిషనర్ మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి శ్రమిస్తున్న విషయం ప్రశంసనీయమే అయితే అదే స్థాయిలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ వంటి సామాజిక విపత్తుపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను అప్రమత్తం చేయాల్సిన అత్యవసరం ఉంది అని ప్రజలు భావిస్తున్నారు.

అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే,ఉన్నత అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ,స్థానిక స్థాయిలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




ఏ.కొండూరు పోలీస్ సిబ్బంది కొంతమంది,స్థానికంగా బెట్టింగ్ నిర్వహించే నిర్వాహకుల వద్ద నుండి భారీ స్థాయిలో మామూళ్లు వసూలు చేస్తూ,వారికి పరోక్షంగా రక్షణ కల్పిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ చర్యలు కేవలం విధి నిర్వర్తనలో వైఫల్యమే కాకుండా, పోలీస్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విధంగా స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమ కార్యకలాపాలకు సహకారం అందించడం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవ్వడంలో పరోక్షంగా భాగస్వామ్యం అవుతున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కట్టడి చేయాల్సిన వ్యవస్థే ప్రోత్సహిస్తున్నదనే భావన ప్రజల్లో బలపడుతోంది.ఈ నేపథ్యంలో ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి, ఇలాంటి అవినీతి ఆరోఎణలపై మగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే యువతను ఈ బెట్టింగ్ మహమ్మారి నుండి రక్షించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని,ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు తావులేకుండా చేయాలని కోరుతున్నారు.యువత భవిష్యత్తు కాపాడటం ప్రభుత్వ మరియు పోలీస్ వ్యవస్థ యొక్క ప్రాథమిక బాధ్యత అనే విషయాన్ని గుర్తించి,ఇకనైనా కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# ఉచిత బస్సు ప్రయాణానికి ఆధార్ కార్డు అవసరం లేదు.. మహిళలకు శుభవార్త చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్‌లో కూడా టీడీపీ, జనసేన, బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా సక్సెస్‌ఫుల్‌గా అమలు చేస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకంలో సరికొత్త రికార్డు నమోదైంది. ఈ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణ ఛార్జీల మొత్తం ఇవాళ్టితో రూ.10 వేల కోట్ల మార్కును చేరుకున్నట్లు అధికారులు వెల్లడించడం గమనార్హం.ఇక ఈ విషయాన్ని టీజీఎస్ఆర్టీసీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే అంటే.. 2023 డిసెంబర్ 9వ తేదీన ఈ ఉచిత బస్సు పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ పథకం.. ప్రస్తుత మార్చి 29వ తేదీ నాటికి 290 కోట్లకు పైగా జీరో టికెట్లను మహిళలకు జారీ చేశారని.. ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

మరోవైపు.. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి.




గతంలో మహిళల ప్రయాణాలు 40 శాతంగా ఉండగా.. ఇప్పుడు అది 67 శాతానికిపైగా పెరిగినట్లు చెప్పాయి. నిత్యం సగటున 35 లక్షల మందికిపైగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని గణాంకాలతో సహా వివరించారు.ఉద్యోగ, ఉపాధి, విద్య అవకాశాల కోసం రాష్ట్రంలోని మహిళలు ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. మరోవైపు.. గ్రామాల నుంచి నాణ్యమైన వైద్యం కోసం మహిళలు ఆస్పత్రుల కోసం హైదరాబాద్ నగరానికి కూడా వస్తుండటం గమనార్హం. మరోవైపు.. కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్రంలో ఉన్న పుణ్యక్షేత్రాలకు కూడా వెళ్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతీసారి మహిళలు బస్సుల్లో ప్రయాణించేటపుడు ఉచిత ప్రయాణం కోసం.. ఆధార్ కార్డును పట్టుకుపోవడం అలవాటుగా మారింది. అయితే మహిళలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు మహాలక్ష్మి పథకం కోసం త్వరలోనే చిప్ ఆధారిత స్మార్ట్ కార్డులను జారీ చేయనున్నట్లు తాజాగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు.చిప్ ఆధారిత స్మార్ట్ కార్డులు అందుబాటులోకి వచ్చిన తర్వాత మహిళలు.. ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరం లేకుండా.. కేవలం స్మార్ట్ కార్డులు చూపించి ఉచితంగా బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని చెబుతున్నారు. బస్సుల్లో పెరిగిన మహిళల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ప్రవేశపెడుతున్నట్లు ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ఇక జీరో టికెట్లను ఆర్టీసీ మహిళలకు జారీ చేస్తుండగా.. వాటికి సంబంధించిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ రూపంలో టీజీఎస్ఆర్టీసీకి చెల్లిస్తోంది. ఇలా చేయడం వల్ల కూడా

# జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి



**మహబూబ్ నగర్ :** జిల్లాలోని తిమ్మజిపేట మండలం ఆవంచ గ్రామంలో మాజీ మంత్రి డాక్టర్‌సి.లక్ష్మారెడ్డి సతీమణి చర్లకొల శ్వేత స్మారకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్(ఎఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ ను మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి (ప్రారంభించారు.ఈ టోర్నీలో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల నుంచి మొత్తం 35 టీంలు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు బిజినేపల్లి, షాద్ నగర్ జట్లు పాల్గొనగా క్రీడాకారులను మాజీ మంత్రి పరిచయం చేసుకున్నారు. కొద్దిసేపు వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఆయన ఉత్సాహపరిచారు. టోర్నీలో పాల్గొంటున్న శుభాకాంక్షలు తెలిపారు.

# మంగపేట లో ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ములుగు జిల్లా మార్చ్ 29 మహతి న్యూస్ ప్రతినిధి:-**
మంగపేట ఏటూరు నాగారం తాడ్వాయి గోవిందరావు పేటలలో ఘనం గా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి నట్లు తెలుగు దేశం పార్టీ ములుగు జిల్లా నాయకులు దరావత్ దేవా నాయక్ తెలిపారు రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు విఫలమైనందున ములుగు జిల్లా ప్రజలు ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు తెలుగు దేశం పార్టీ క్రమ శిక్షణ పార్టీ ప్రజలు మరల తెలుగు దేశం పార్టీ వైపు ఎదురుచూస్తున్నారు ప్రజల ఆలోచనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ములుగు జిల్లాల్లో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు శ్రమించి పార్టీ నిర్మాణం చేసి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలని అప్పుడే అవినీతి లేని ఆదర్శవంతమైన పాలన అందిస్తామని పేదలకు బడుగు బలహీనవర్గాలకుసముచిత న్యాయ జరుగు తుంది అని ములుగు జిల్లా తెలుగదేశం పార్టీ నాయకులు దేవా నాయక్ తెలిపారు పేదల పెన్నిధి పేదల కోసం పోరాటం చేసిన వారని నిరుపేదలను గెలిపిస్తే పోరాట పంథాను మార్చి ఇప్పుడు లాండ్ సాండ్ మణి మాఫియా గా మారి దోచుకోవడం లో వెనుకాడడం లేదని దేవా నాయక్ గుర్తు చేశారు ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి. ఎల్ వి జి నాయు డు, సత్యనారాయణ, హరి ప్రసాద్, కృష్ణా రావు, నాగేశ్వర్ రావు, రమేష్ తదిరులు పాల్గొన్నారు...

# జక్లేర్ ఉప మండల హిందూ సమ్మేళన కమిటీ ఎన్నిక..

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**




మక్తల్ నియోజకవర్గం.జక్లేర్ లో ఏప్రిల్ 5న జరిగే హిందూ సమ్మేళనం కొరకై ఈరోజు హిందూ సమ్మేళన కమిటీ ఏర్పాటు చేయడమైనది. ఈ కమిటీ అధ్యక్షులుగా దాసరి భరత్, ఉపాధ్యక్షులుగా కావలి రుకేష్, వాకిటి అనిల్, నర్సింలు, దాసరి మహేష్ గుడిగండ్ల, జవలాపురశీ హనుమప్ప,ప్రధాన కార్యదర్శి కార్యదర్శిగా వీరేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా రాఘవేందర్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి వీరేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసి సమైక్యపరిచి భారతదేశంను విశ్వగురు స్థానంలో నిలిపే ప్రయత్నంలో భాగంగా ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి అంబత్రేయ క్షేత్రం ఆదిత్య పరాశ్రీ స్వామిజీ మరియు నేరేడుగం మఠం శ్రీ శ్రీ శ్రీ పంచమ సిద్దిలింగేశ్వర స్వామిజీ లు కూడా హాజరవుతున్నందున హిందూ బంధువులందరూ కూడా కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## చలో డిల్లి. మార్చి 30 న దేశవ్యాప్తంగా విశ్రాంత బొగ్గు కార్మి కుల ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం పిలుపు.

**హనుమకొండ జిల్లా మార్చి 29 మహతి న్యూస్ ప్రతినిధి:-**



బొగ్గు పరిశ్ర మలల్లో పని చేసి పదవి విరమణ పొందిన కార్మికులు తమ పెన్షన్ పెరుగుదల మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న ఢిల్లీలో తల పెట్టిన దర్నా కార్యక్రమము నిర్వహించు చున్నారు. 1998 నుండి పెన్షన్ అమలు, వాస్తవంగా దాదాపు 20 సంవత్సరాల కాలము గడిచిన పెన్షన్లో ఎలాంటి పెరు గు దల లేదు, కావున కు పెంచాలి తక్షణమే కనీస పెన్షన్ 15,000 రూపాయలకు పెంచాలి.మరియు డీ.ఏ.కూడిన 50% పెన్షను అమలు చేయడం డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ విశ్రాంతి ఉద్యోగులు పిలుపు ఇచ్చిన సంఘము అధ్యక్షులు కాదర్ల ప్రకాష్ మాట్లాడుతూ సింగరేణిలో కూడా ఇప్పటివరకు నెలవారి పెన్షన్ 500 నుంచి ?1000 తీసుకున్న వారి సంఖ్య దాదాపు 10 వేల మంది ఉన్నారని అలాగే సీపీరఆర్ ఎం ఎస్ ఎన్ ఈ 8 లక్షల నుండి 25 లక్షలు పెంచాలని కోరినారు. ప్రధాన కార్యదర్శి సెహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న కార్యక్రమమునకు ధర్నా కార్యక్రమంనకు మన సంఘం నుండి హనుమకొండలో సంఘీభావం తెలపాలని దీనికి గాను మన విశ్రాంతి సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతము చేయాలని తెలుపు నిచ్చారు. ఈ కార్యక్రమ మునకు శ్రీ నలబాల దామోదర్, మరియు ఎస్.కె హసన్ కూడా విశ్రాంతి సింగరేణి కార్మికులు ఈ ధర్నాకు సంఘీభావము తెలుపగలరని పిలుపునిచ్చారు....

## దొరికిన విలువైన పార్శిల్ ను తిరిగి ఇచ్చి గొప్ప మనసు చాటుకున్న మాజీ వార్డ్ మెంబర్ గోపిరెడ్డి ప్రమీల



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీ దేవి పల్లి గ్రామ పంచాయతీ 9వ వార్డు మాజీ వార్డ్ మెంబర్ గోపిరెడ్డి ప్రమీలకు ప్యాకింగ్‌తో ఉన్న రైస్ కుక్కర్ పార్సిల్ దొరికింది మానవత్వంతో ఆమె కొరియర్ బాయ్స్‌కు కాల్ చేసి దొరికిన విషయాన్ని తెలియజేశారు. ఆ వస్తువును పార్సిల్ బాయ్ కి తిరిగి అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు.మానవత్వం ఇంకా మిగిలి ఉందని నిదర్శనం.. గోపిరెడ్డి ప్రమీల చేసిన ఉపకారమని ఏ టి ఈ సి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బాలు నాయక్ అభినందించారు. ఆమె నిజాయితీ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి ప్రసాద్ (బెంజి) పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.

**- 2000- 2001 ఎస్ ఎస్ సి బ్యాచ్ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ**
**- మహర్షి గురుకుల విద్యాలయం పెద్దాపూర్ భూపాలపల్లి జిల్లా**







**వరంగల్ జిల్లా మార్చ్ 29 మహతి న్యూస్ ప్రతినిధి:-**
భూపాలపల్లి జిల్లా పెద్దాపూర్ విలేజ్ లో 2000- 2001 ఎస్ ఎస్ సి బ్యాచ్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ నిర్వహించిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మరియు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా వగ్లాపూర్ జి ఎస్ ఆర్ రిసార్ట్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరెడ్డి వెంకటరెడ్డి, రావుల వెంకట్ రెడ్డి, బి. దేవేందర్ రెడ్డి, ఎస్.కె అంజాద్, హరి ప్రసాద్, మరియు విద్యార్థులు అజ్మీర దల్ సింగ్, ఏ రఘుపతి, వెంకటేశ్వర్లు, సతీష్, కుమార్, రాము, వేణు, సాంబయ్య,సంపత్,సతీష్,అజ్మీర బాలు నాయక్, తిరుపతి, కిరణ్, పల్లవి రాజు నాయక్, రజిత, హారిక, మద్ది రజిత, మాధవి, రజిని అనిత స్వాతి మొదలైన వారు పదో తరగతి చదువుకున్న క్లాస్మేట్స్ అందరూ ఒకే చోట కలిసి సిల్వర్ జూబ్లీ నిర్వహించుకున్న సందర్భంగా మాట ముచ్చట్లతో ఆటపాటలతో నిర్వచించిన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న మిత్రులు...

# ఎన్ ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి

**ప్రజలు పెద్ద ఎత్తున వచ్చినందుకు ట్రస్ట్ అధ్యక్షులు మహేష్ నాయక్ పత్తిపల్లి వారిని అభినందించారు.**






**ములుగు జిల్లా మార్చ్ 29 మహతి న్యూస్ ప్రతినిధి:-**
ములుగు జిల్లా మల్లంపల్లి మండలం లో ఎన్ ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు అందులో 98 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు అందులో 57 మందికి ఆపరేషన్ అవసరం అని నిర్ధారించి వారిని సమస్త వారు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన బస్సులో హైదరాబాదు శంకర ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడ వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసి మరియు అద్దాలు సమకూర్చి మరియు ఉండడానికి భోజనం అన్నియు సమస్త వారు సమకూర్చుతారు మరియు ఆపరేషన్ అయిపోయిన తరువాత ప్రత్యేకమైన బస్సులో తిరుగు ప్రయాణం కూడా కల్పిస్తున్నాము ఇటువంటి మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రజలందరికీ మరియు ఇంత మంచి సిబిరాన్ని అందించిన శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ యాజమాన్యానికి ట్రస్ట్ చైర్మన్ మహేష్ నాయక్ పత్తిపల్లి ధన్యవాదాలు తెలిపారు....

# ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఐఐటీ హైదరాబాద్ 'సండేస్ ఆన్ సైకిల్'లో 1000 మందికి పైగా పాల్గొన్నారు

**ప్రధానాంశాలు.**









**సంగారెడ్డి,మార్చ్ 29,మన మహతి న్యూస్** :ఫిట్ ఇండియా 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం ఐఐటీ హైదరాబాద్‌లో 1000 మందికి పైగా సైక్లిస్టులతో ఉత్సాహంగా నిర్వహణపుల్లెల గోపీచంద్, ఫిట్ ఇండియా డైరెక్టర్ మరియు ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ చేత కార్యక్రమానికి శ్రీకారంసైక్లింగ్, రన్నింగ్ మరియు ఫిట్‌నెస్ కార్యకలాపాలతో క్యాంపస్ ఉత్సాహభరితంహైదరాబాద్, మార్చి 29, 2026: ఆరోగ్యవంతమైన భారతదేశం లక్ష్యంగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పిలుపుకు అనుగుణంగా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (××ు౧), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు యువజన వ్యవహారాలు ు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఫిట్ ఇండియా కార్యక్రమంతో కలిసి "సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు, అధ్యాపకులు మరియు బాహ్య సమాజం నుండి కలిపి 1000 మందికి పైగా పాల్గొని ఫిట్‌నెస్, సైక్లింగ్ మరియు ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించారు.ఐఐటీ హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం క్యాంపస్‌ను ఉత్సాహభరితమైన ఫిట్‌నెస్ వేదికగా మార్చింది. 10 కి.మీ మరియు 20 కి.మీ సైక్లింగ్ మార్గాలతో పాటు వార్మ్-అప్ సెషన్లు, జుంబా మరియు కమ్యూనిటీ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఫిట్ ఇండియా దృష్టిలో భాగంగా సైక్లింగ్ వంటి సులభమైన మరియు స్థిరమైన పద్ధతుల ద్వారా ప్రతిరోజూ ఫిట్‌నెస్‌ను అలవాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్ హాజరై ప్రారంభించారు. ఫిట్ ఇండియా ు ఖేలో ఇండియా డైరెక్టర్ సుశాంత్ కంద్వాల్, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి పాల్గొన్నారు. ప్రత్యేక అతిథులుగా చందనా జయరాం, రవి నేథా మరియు సంతాన సెల్వన్ హాజరయ్యారు.సందర్భంగా మాట్లాడిన పుల్లెల గోపీచంద్, క్రీడలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. శారీరక కార్యకలాపాలు దీర్ఘకాలిక శక్తి, క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. విద్యార్థులు క్రీడలను అలవాటుగా చేసుకోవాలని సూచిస్తూ, హాఫ్ మారథాన్ మరియు సైక్లింగ్ వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న ఐఐటీ హైదరాబాద్‌ను అభినందించారు.

ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ:"ఐఐటీ హైదరాబాద్‌లో ఫిట్‌నెస్ మరియు ఆరోగ్యం విద్యలో కీలక భాగమని మేము విశ్వసిస్తున్నాము. విద్యార్థులు సైక్లింగ్‌ను జీవనశైలిగా స్వీకరించేందుకు ప్రోత్సహిస్తున్నాము. అడ్మిషన్ సమయంలోనే సైకిల్ కొనుగోలు చేయడానికి మద్దతు అందిస్తున్నాము. అలాగే క్రీడల్లో నిరంతరంగా పాల్గొనడం ద్వారా అకడమిక్ క్రెడిట్స్‌ను అనుసంధానం చేసే విధంగా మా ఫ్రాక్టల్ అకడమిక్ సిస్టమ్‌లో భాగంగా క్రీడలను సమగ్రపరచడానికి




ప్రయత్నిస్తున్నాము. 'సండేస్ ఆన్ సైకిల్' వంటి కార్యక్రమాలు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడటంతో పాటు ఫిట్ ఇండియా లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తాయి."ఫిట్ ఇండియా డైరెక్టర్ సుశాంత్ కంద్వాల్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి వచ్చిన భారీ స్పందన ఫిట్ ఇండియా ఉద్యమం దేశవ్యాప్తంగా ఎంత ప్రభావం చూపుతోందో తెలియజేస్తుందని అన్నారు. ఐఐటీ హైదరాబాద్ వంటి సంస్థలు ఫిట్‌నెస్‌ను విద్యార్థుల జీవితంలో భాగం చేస్తున్న మోడల్ క్యాంపస్‌గా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు."పాల్గొనేవారి సంఖ్య పెరుగుతూ, ఉత్సాహం కొనసాగుతున్న నేపథ్యంలో 'సండేస్ ఆన్ సైకిల్' కేవలం ఒక కార్యక్రమం కాకుండా దేశవ్యాప్తంగా ఫిట్‌నెస్, కమ్యూనిటీ మరియు సస్టైనబిలిటీని కలిపే ఉద్యమంగా మారుతోంది. ఐఐటీ హైదరాబాద్ వంటి సంస్థలు ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి దోహదపడుతున్నాయి" అని ఆయన అన్నారు.

ఫిట్ ఇండియా అంబాసడర్ చందనా జయరాం మాట్లాడుతూ, ఫిట్‌నెస్ శరీరాన్ని బలపరచడమే కాకుండా జీవితంలో అవకాశాలను పెంచుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సులభంగా చేయగలిగే వ్యాయామంగా సైక్లింగ్‌ను అలవాటు చేసుకోవాలని సూచించారు.ఐఐటీ హైదరాబాద్ సైక్లింగ్ ఇనిషియేటివ్ ఫ్యాకల్టీ ఇన్-చార్జ్ డా. హిమాంశు జోషి మాట్లాడుతూ:"ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు మరియు సమాజాన్ని ఆరోగ్యకర జీవనశైలికి ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఐఐటీ హైదరాబాద్ విస్తారమైన పచ్చదనంతో కూడిన క్యాంపస్ మరియు క్రీడా వసతులు ఇలాంటి కార్యకలాపాలను నిరంతరం నిర్వహించడానికి అనుకూలంగా ఉన్నాయి. ఫిట్‌నెస్‌ను విద్యార్థుల దైనందిన జీవితంలో సహజ భాగంగా మార్చే దిశగా మేము కట్టుబడి ఉన్నాము."

ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అభిరుచిగల వారు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని కమ్యూనిటీ అనుబంధాన్ని మరియు ఆరోగ్యకర పోటీని ప్రతిబింబించారు.ఐఐటీ హైదరాబాద్ గురించి:2008లో స్థాపించబడిన ఐఐటీ హైదరాబాద్, కేవలం 17 సంవత్సరాలలోనే విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్‌లలో ప్రముఖ స్థానాన్ని సంపాదించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (చీ×=ఖీ-2025) ప్రకారం ఇంజినీరింగ్ సంస్థలలో 7వ స్థానంలో నిలిచింది మరియు ఇన్నోవేషన్‌లో 6వ స్థానాన్ని సాధించింది. ప్రారంభం నుంచే టాప్ 10లో స్థానం నిలుపుకుంటూ వస్తోంది.

ఘు వరల్డ్ మరియు ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో వరుసగా 664వ మరియు 270వ స్థానాలను సాధించింది. 2025లో 501--550 స్థాయిలో ఉన్న ఇంజినీరింగ్ ు టెక్నాలజీ విభాగంలో 2026లో 395వ స్థానానికి చేరుకొని గ్లోబల్ టాప్ 400లోకి ప్రవేశించింది.

స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ--ఎల్సివియర్ విడుదల చేసిన ప్రపంచ టాప్ 2% శాస్త్రవేత్తల జాబితాలో 31 మంది అధ్యాపకులు 46 స్థానాలను సాధించారు. "ఇన్వెంటింగ్ ు ఇన్నోవాటింగ్ ఇన్ టెక్నాలజీ ఫర్ హ్యూమానిటీ అనే నినాదంతో ఐఐటీ హైదరాబాద్ నిరంతరం ముందుకు సాగుతోంది.

340ం పూర్తి సమయ అధ్యాపకులు, 350ం సిబ్బంది మరియు 5760ం విద్యార్థులతో ఐఐటీ హైదరాబాద్ బలమైన పరిశోధన వ్యవస్థను కలిగి ఉంది. 5390ం పరిశోధన ప్రాజెక్టులు (రూ. 1730 కోట్ల విలువ), 13,200ం పబ్లికేషన్లు, 2,55,000ం సైటేషన్లు, 158 ఫ్ర-ఱఅసవఞ, 710ం పేటెంట్లు (2025లో 250 పేటెంట్లు), మరియు 340ం స్టార్టప్‌లు (రూ. 1500 కోట్ల ఆదాయం, 1100ం ఉద్యోగాలు) వంటి గణాంకాలతో ఇది దేశంలో ముందంజలో ఉంది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com